


## హోలీస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### నోరు

**మూలవాక్యము:-**

**యెషయా 53:7** అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

**1పేతు 2:22** ఆయన పాపము చేయలేదు. ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు.

సర్వ సాధారణముగా ఎవరైన మనలను నొప్పిస్తూ ఒక మాట మాట్లాడితే మనము తిరిగి నాలుగు మాటలుతో ఎదుటి వారిపై ఎదురు దాడి చేస్తాము. అయితే యేసయ్య సిలువ ప్రయాణమునకు ముందు, సిలువ ప్రయాణములో, సిలువపైన వ్రేలాడుతున్నప్పుడు అనేకులు ఆయనను అపహసించారు, దూషించారు గేళి చేశారు, అవమానించారు, తిట్టారు, దెబ్బలు కొట్టారు. అయితే ఆశ్చర్యమేమిటంటే ఆయన నోరు తెరువ లేదు, ఆయన బదులు పలుకలేదు. ఈ అంశం ధ్యానము చేస్తున్నప్పుడు మన నోరు ఎలా ఉంది, మన నోరు ఏం మాట్లాడుతుంది? అన్నది గమనించాలని కోరుకుంటున్నాను.

పరిశుద్ధ గ్రంధంలో చెప్పబడిన కొన్ని రకాల నోరుల గురించి ధ్యానము చేసుకుందాం.

**1. దేవుని నోరు:-**

**సామె 2:6** యెహోవాయే జ్ఞానమిచ్చువాడు తెలివియు వివేచనయు ఆయన నోట నుండి వచ్చును.

**2. ప్రవక్త నోరు:-**

**యెష 49:2** నా నోరు వాడిగల ఖడ్గముగా ఆయన చేసియున్నాడు. తన చేతి నీడలో నన్ను దాచియున్నాడు నన్ను మెరుగుపెట్టిన అంబుగా చేసి తన అంబుల పొదిలో మూసిపెట్టియున్నాడు.

**యెష 50:4** అలసినవానిని మాటల చేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసియున్నాడు. శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ఆయన ప్రతి యుదయమున నాకు విను బుద్ధి పుట్టించుచున్నాడు.

**3. నీతిమంతుల నోరు:-**

**కీర్తన 37:30** నీతిమంతుల నోరు జ్ఞానమును గూర్చి వచించును. వారి నాలుక న్యాయమును ప్రకటించును.

**సామె 10:11** నీతిమంతుని నోరు జీవపు ఊట భక్తిహీనుల నోరు బలాత్కారము మరుగుపరచును.

**సామె 10:31** నీతిమంతుని నోరు జ్ఞానోపదేశమును పలుకును. మూర్ఖపు మాటలు పలుకు నాలుక పెరికి వేయబడును.

**4. యథార్థవంతుల నోరు:-**

**సామె 12:6** భక్తిహీనుల మాటలు నరహత్య చేయ పొంచివారి వంటివి. యథార్థవంతుల నోరు వారిని విడిపించును.

**1. భక్తిహీనుల నోరు:-**

**కీర్త 109:2** నన్ను చెరుపవలెనని భక్తిహీనులు తమ నోరు కపటము గల తమ నోరు తెరచియున్నారు. వారు నా మీద అబద్ధములు చెప్పుకొనుచున్నారు.

**సామె 10:11** నీతిమంతుని నోరు జీవపు ఊట భక్తిహీనుల నోరు బలాత్కారము మరుగుపరచును.

**సామె 15:28** నీతిమంతుని మనస్సు యుక్తమైన ప్రత్యుత్తరమిచ్చుటకు ప్రయత్నించును. భక్తిహీనుల నోరు చెడ్డ మాటలు కుమ్మరించును.

**సామె 19:28** వ్యర్థుడైన సాక్షి న్యాయము నపహసించును. భక్తిహీనుల నోరు దోషమును జుర్రుకొనును.

**2. బుద్ధిహీనుల నోరు:-**

**సామె 15:2** జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును. బుద్ధిహీనుల నోరు మూఢ వాక్యములు కుమ్మరించును.

**సామె 18:7** బుద్ధిహీనుని నోరు వానికి నాశనము తెచ్చును. వాని పెదవులు వాని ప్రాణమునకు ఉరి తెచ్చును.

**ప్రసంగి 10:12** జ్ఞానుని నోటి మాటలు ఇంపుగా ఉన్నవి, అయితే బుద్ధిహీనుని నోరు వానినే మ్రింగివేయును.

**3. అన్యజనుల నోరు:-**

**కీర్త 144:7,8** పై నుండి నీ చెయ్యి చాచి నన్ను తప్పింపుము. మహా జలములలో నుండి అన్యుల చేతిలో నుండి నన్ను విడిపింపుము. వారి నోరు వట్టి మాటలాడుచున్నది. వారి కుడిచేయి అబద్ధముతో కూడి యున్నది.

**4. మూఢుల నోరు:-**

**సామె 10:14** జ్ఞానులు జ్ఞానము సమకూర్చుకొందురు. మూఢుల నోరు అప్పుడే నాశనముచేయును.

**5. దుష్టుని నోరు:-**

**కీర్త 10:7** వారి నోరు శాపముతోను కపటముతోను వంచనతోను నిండియున్నది. వారి నాలుక క్రింద చేటును పాపమును ఉన్నవి.

కీర్త 17:10 వారు తమ హృదయమును కఠినపరచుకొనియున్నారు. వారి నోరు గర్వముగా మాటలాడును.

**6. ఇచ్చకపు మాటలాడు నోరు:-**

**సామె 26:28** అబద్ధములాడువాడు తాను నలుగగొట్టినవారిని ద్వేషించును. ఇచ్చకపు మాటలాడు నోరు నష్టము కలుగజేయును.

**7. వేశ్య నోరు:-**

**సామె 22:14** వేశ్య నోరు లోతైన గొయ్యి యెహోవా శాపము నొందిన వాడు దానిలో పడును.

**సామె 30:20** జారిణి యొక్క చర్యయును అట్టిదే; అది తిని నోరు తుడుచుకొని నేను ఏ దోషమును ఎరుగ నను.

**8. జారస్త్రీ నోరు:-**

**సామె 5:3-4** జార స్త్రీ పెదవుల నుండి తేనె కారును దాని నోటి మాటలు నూనె కంటెను నునుపైనవి. దాని వలన కలుగు ఫలము ముసిణిపండంత చేదు అది రెండంచులు గల కత్తియంత పదునుగలది.

**9. సర్ప సంతానపు నోరు:-**

**మత్త 12:34** సర్పసంతానమా, మీరు చెడ్డ వారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమం దు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా.

**విశ్వాసికి ఉండవలసిన నోరు:- ( విశ్వాసి నోరు ఏమి చేయాలి)**

**కీర్త 49:3** నా నోరు విజ్ఞాన విషయములను పలుకును. నా హృదయ ధ్యానము పూర్ణ వివేకమును గూర్చినదై యుండును.

**కీర్త 51:15** ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము.

**కీర్త 63:5** క్రొవ్వు మెదడు నాకు దొరకినట్లుగా నా ప్రాణము తృప్తిపొందుచున్నది. ఉత్సహించు పెదవులతోనా నోరు నిన్ను గూర్చి గానము చేయుచున్నది.

**కీర్త 71:8** నీ కీర్తితోను నీ ప్రభావవర్ణనతోను దినమంతయు నా నోరు నిండియున్నది.

**కీర్త 71:15** నీ నీతిని నీ రక్షణను నా నోరు దినమెల్ల వివరించును. అవి నాకు ఎన్నశక్యము కావు.

**కీర్త 78:2** నేను నోరు తెరచి ఉపమానము చెప్పెదను. పూర్వకాలపు గూఢవాక్యములను నేను తెలియజెప్పెదను.

**కీర్త 145:20** యెహోవా తన్ను ప్రేమించు వారినందరిని కాపాడును. అయితే భక్తిహీనులనందరిని ఆయన నాశనము చేయును. నా నోరు యెహోవాను స్తోత్రము చేయును.

**సామె 8:7** నా నోరు సత్యమైన మాటలు పలుకును. దుష్టత్వము నా పెదవులకు అసహ్యము.

**Warning:-**

**సామె 13:3** తన నోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును. ఊరకొనక మాటలాడువాడు తనకు నాశనము తెచ్చుకొనును.

**సామె 30:32** నీవు బుద్ధిహీనుడవై అతిశయపడి యుండిన యెడల కీడు యోచించి యుండిన యెడల నీ చేతితో నోరు మూసికొనుము.

**ముగింపు:–**

ప్రియులారా, నీవు ఎలాంటి నోరు కలిగి ఉన్నావో పరిశీలించుకో? విశ్వాసికి తగిన నోరు నీవు కలిగి ఉండకపోతే, ప్రవక్తలకు, భక్తులకు తగిన నోరు కలిగి యుండకపోతే ఈ లెంట్‌లో ఉపవాసముండి అట్టి నోరు దయ చేయమని ప్రభువుకు ప్రార్థించు.

అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్...